క్లుప్తంగా

కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో ముత్యాల నాగరాజు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.సురేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ సీఈవో వై.రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోలగాని జయరాములు, రాగిరి కిష్టయ్య ,మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, తూర్పునూరి శంకరయ్య, కొండూరు సత్తయ్య, అంజయ్య, మద్దెల మారయ్య, గంధమల్ల గోపాల్, లోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు ఎర్ర సుధాకర్‌కు సన్మానం



సుధాకర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

గుండాల : నేషనల్ టీచర్స్ అవార్డు అందుకున్న మండలంలోని బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర సుధాకర్‌ను శనివారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గద్వాల ఉపేందర్, సోమిరెడ్డి, రవి, రాజశేఖరరెడ్డి, సురేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, ఉషశ్రీ, సుధాకర్, తిరుపతి, మౌనిక, ప్రియాంక, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జేఈగా గ్రామ కార్యదర్శి



రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బిర్రు పవన్‌కుమార్ ఇటీవల సౌత్ సెంట్రల్ రైల్వే జేఈ ఉద్యోగాన్ని ఎంపికయ్యాడు. సౌత్ సెంట్రల్ రైల్వేలో ఉద్యోగం సాధించిన పవన్‌కుమార్‌ను ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్‌తో పాటు పలువురు అభినందించారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



ధాన్యం పరిశీలిస్తున్న తహసీల్దార్ హరికృష్ణ

గుండాల : రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తహసీల్దార్ ఎస్.హరికృష్ణ అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తూకం వేయాలని పీఏసీఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పలువురు వ్యవసాయ అధికారులు, రైతులు ఉన్నారు.

పిలాయిపల్లిలో హైనా పాదముద్రలు

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధిలోని పిలాయిపల్లి నుంచి దేశ్‌ముఖి గ్రామానికి వెళ్లే మార్గంలో హైనా పాదముద్రలను గుర్తించినట్లు ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పిలాయిపల్లి నుంచి దేశ్‌ముఖికి వెళ్లే మార్గంలో అనుమానస్పందంగా ఉన్న పాదముద్రలన్నాయని స్థానికులు తెలుపగా ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలపారు. వారు అనుమానస్పదంగా ఉన్న పాదముద్రలను పరిశీలించి హైనా పాదముద్రలుగా గుర్తించినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో రూ.20లక్షల హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ జింక జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్క వెంకటేష్, కాసుల బాలరాజు, మచ్చ స్వామి, చెక్క రాజు, వడ్డేపల్లి రఘుపతి, ఇరకు పెంటయ్య, ఎల్లండి మల్లేశ్, నర్సింహ పాల్గొన్నారు.

ర్యాలీలు.. ధర్నాలు.. రాస్తారోకోలు

- రిజర్వేషన్ల సాధనకు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ సక్సెస్
- మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు



చౌటుప్పల్ : జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : రాస్తారోకోలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు



ఆలేరు : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న నాయకులు



మోత్కూరు : బంద్‌లో పాల్గొన్న బీసీ జేఏసీ నాయకులు



భువనగిరిటౌన్ : ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బంద్ భువనగిరి పట్టణంలో విజయవంతమైంది. బందులో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీసీ సంఘాల నాయకులు పాల్గొని ర్యాలీలు తీశారు. అనంతరం రోడ్లపై రాస్తారోకోలు నిర్వహించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. బంద్‌లో బీసీ సంఘాల సమన్వయకర్తలు మెరుగు మధు, మాటూరి అశోక్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టిపాముల బాబురావు, నాయకులు పెంట నరసింహ, , దేవరకొండ నరసింహాచారి, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దశరథ, కూర వెంకటేష్, రత్నపురం బలరాం, ఏవీ కిరణ్, ఏశాల అశోక్, ఎనబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు.

సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..

పట్టణ కేంద్రంలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పల్లెర్ల అంజయ్య, నాయకులు వడ్డబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలేరులో..

ఆలేరు: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన బంద్ ఆలేరు పట్టణంలో విజయవంతమైంది. బంద్ కారణంగా దీపావళి పండుగకు ఊళ్లకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇజాజ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మవెంకటస్వామి, మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్ , మాజీ ఎంపీపీ గందమల్ల అశోక్, జెట్ట సిద్దులు పాల్గొన్నారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, నాయకులు పుట్ట మల్లేష్‌గౌడ్, మొరిగాడి చంద్రశేఖర్‌గౌడ్, చెక్క వెంకటేశ్వర్లు, ఆర్.జనార్ధన్, అడివయ్య, ఎక్బాల్, మంగ నర్సింహులు, పేరపు రాములు,కొడి మహేందర్, పంతం కృష్ణ, రామకృష్ణ, పూల నాగయ్య, కొలుపుల హరినాథ్, జెల్లి నర్సింహులు, మామిడాల భిక్షపతి పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నందగంగేష్, ప్రధాన కార్యదర్శులు ఎలుగల వెంకటేష్, సుంకరి సజన్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, వడ్డేమాన్ నరేందర్, తునికి దశరథ, బైరి మహేందర్,బందెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో..

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని కొలనుపాకలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో నాయకులు గంగుల శ్రీనివాస్, ఆరె పాండు, మల్లేశం, అంజయ్య, కొండల్, బాలరాజు, సుధీర్‌కుమార్, చెక్క వెంకటేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద వంట వార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు పోచం సోమయ్య, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్, పోన్నబోయిన రమేష్, జంగ శ్రీను, యానాల దామోదరరెడ్డి, అన్నెపు వెంకన్న, గడ్డం నర్సింహ, కలిమెల నర్సయ్య, బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, గూదె మధుసూదన్, నరేష్, చాపల అంజయ్య, శ్రీనివాస్, అవిశెట్టి అవిలుమల్లు, గుంటి సతీష్, సజ్జనం మనోహర్, గనగాని నర్సింహ, మెంట నాగేష్, అంతటి నర్సయ్య, బయ్యని పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శనివారం చేపట బీసీ బంద్ విజయవంతమైంది. అఖిలపక్షాల ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూదన్‌రెడ్డి, భారత లవకుమార్, పాక వెంకటేశ్, బత్తుల శ్రీశైలంగౌడ్, బాత్క లింగస్వామి, సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, రంగ విశ్వనాథం, బైరు రామాంజనేయులుగౌడ్, మైసగోని వెంకటేశ్, ముద్దం సత్యం, చెన్నబత్తిని బుద్ధ యాదగిరి, మంచాల మధు, గోడళ్ల నాగభూషణం, సుర్కంటి సాయిరెడ్డి, శివ, ముత్యాలు, లక్ష్మణ్, పాంకుంట్ల బస్వయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తా, చీకటిమామిడి చౌరస్తా వద్ద శనివారం అఖిల పక్ష నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూదెబాల్ నర్సింహ, పోలగొని వెంకటేష్ గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, కొండోజు ఆంజనేయులు, బోనంకూర మల్లేష్, వడ్లకొండ ఆనంద్, రాంపల్లి మహేష్ గౌడ్, మేడబోయిన గణేష్, బట్కీరు బీరప్ప, మాందాల రామస్వామి, మన్నె శ్రీధర్, రాగుల బల్‌రామ్, రంగారామాగౌడ్, వినోద్ నాయక్,అన్నెమైన వెంకటేష్, ఈగల బాల్‌రాజ్, ఎలబోయిన రవిశంకర్, పాల్గొన్నారు.

వలిగొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. వివిధ పార్టీలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా రాస్తారోకోలు నిర్వహించి నిర్వహించిన నిరసన తెలిపారు.

తుర్కపల్లిలో..

తుర్కపల్లి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకల వెంకటేష్, ధనావత్ శంకర్‌నాయక్, పోతరాజు జహంగీర్, సిలువేరు దుర్గయ్య, కోడూరి కొమరయ్య, భూక్య సంతోష్‌నాయక్, ఐలయ్య. మల్లేష్, సత్తయ్య, బూషి మహేష్, సొన్నాయిల రఘు, దూస్‌సింగ్, శివరాములు, యాకుబ్, మల్లేష్, పరమేష్, సత్యనారాయణ, రమేష్, లక్ష్మీనారాయణ, నాగరాజు, శ్రీనివాస్, మోహన్‌బాబు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించిన బంద్ విజయవంతం అయ్యింది. బంద్‌లో అన్ని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, తెలుగుదేశం పార్టీలు, బీసీ, ఎస్సీ సంఘాలు పాల్గొన్నాయి. పట్టణంలోని దుకాణాలు బంద్ చేయించి ర్యాలీలు తీశారు. జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. బంద్‌లో ఆయా పార్టీల నాయకులు, బీసీ, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో శనివారం అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు జూకంటి ప్రవీన్‌కుమార్, మహేందర్ గౌడ్, మేకల రమేష్, నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, దాచేపల్లి రాజు, వస్పరి సుధాకర్, దాచేపల్లి శ్రీను, రాంగల్ల శ్రీను, మూల పోచయ్య, చిమ్మి సత్యనారాయణ, కొక్కొండ సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్, సిహెచ్ లక్ష్మణ్, రాజు , కాకల్ల నవీన్, ఇరేని శ్రీధర్, అరేనీ నవీన్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బీసీ సంఘాలు, బీజేపీ, కాంగ్రెస్ , బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు వీరమళ్ల కార్తీక్, బొల్లేపల్లి లక్ష్మణ్, కొర్ర సర్వన్, ఉప్పల లింగస్వామి, సూరపల్లి శివాజీ, తెలంగాణ భిక్షం, గుంటోజు శ్రీనివాసాచారీ, గాలయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

బీబీనగర్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్‌లో భాగంగా కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పోచంపల్లి చౌరస్తాలో బిల్లు వ్యతిరేకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పంజాల రామాంజనేయులు, గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సుర కంటి సత్తిరెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండీ అక్బర్, ఎండీ మోయిన్, మల్లగారి శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాసులు, మంచాల రవికుమార్, కొంతం లింగయ్య గౌడ్, భువనగిరి సదానందం గౌడ్, గూడూరు నరోత్తం రెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్, కడెం పాండురంగం గౌడ్, సుర్వి జంగయ్య గౌడ్, వంగరి పరంకుశం పాల్గొన్నారు. కొండమడుగు మెట్టు వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజ మల్లేష్, మున్నా, ఆంజనేయులు గౌడ్, అఫ్రోజ్ అలీ, మహేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. మండలంలోని చౌల్లరామరం- అడ్డగూడూరు చౌరస్తాలో, వలిగొండ - తొర్రూర్ జాతీయ రహదారి పై అఖిల పక్ష నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మనగోటి జోజి, పొన్నాల వెంకటేశ్వర్లు, అరవింద్, బుర్ర అనిల్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో బంద్ నిర్వహించారు. కాటేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముత్తిరెడ్డిగూడెంలో అఖిల పక్షం జేఏసీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అఖిలపక్షం నాయకులు ఎగ్గిడి కృష్ణ, బొలగాని జయరాములు, పచ్చిమట్ల మదార్‌గౌడ్, ఆడెపు శ్రీనివాస్, గంధమల్ల లింగస్వామి, బొలగాని సత్యనారాయణ, మాణిక్యం, కృష్ణ, చిర్ర రవీందర్, నాగరాజు, ఐలయ్య, భాస్కరుణి రఘునాథరాజు, గణేష్, అంజనేయులు, నాగచందర్, మల్లేష్, మత్స్యగిరి తదితరులు ఉన్నారు.

రామన్నపేట: బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఆయా కార్యక్రమాల్లో నాయకులు నకిరేకంటి మొగులయ్య, జెల్లల పెంటయ్య, ఊట్కూరి నర్సింహ్మ, పోచబోయిన మల్లేశం, బండ మధుకర్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, బందెల రాములు, కూనూరు శ్రీనివాస్, బద్దుల రవి, కన్నబోయిన బలరాం, వనం చంద్రశేఖర్, కల్లూరి నాగేష్, బోయిని ఆనంద్ పాల్గొన్నారు.

గుండాల : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మండడి రామకృష్ణారెడ్డి, గడ్డమీది పాండరి, కుసుమని హరిశ్చంద్ర, అనంతుల రామచంద్రయ్య, ఎం.డి.ఖలీల్, మద్దెపురం రాజు, అన్నెపర్తి యాదగిరి, పి.వెంకన్న, గిరికత్తుల శ్రీనివాస్, ఎండీ.సిరాజోద్దీన్, పరశురాములు, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, సాయి, పరశురాములు, స్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్‌లో అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరుతు బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట అఖిల పక్షాల నాయకులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం క్రిష్ణ, బబ్బూరి శ్రీధర్,పేరబోయిన మహేందర్, పాపట్ల నరహరి, గుండు నర్సింహ, ఎండీ సలామ్, మచ్చ నర్సింహ, కల్లూరి మల్లేషం పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: బైక్ ర్యాలీలో పాల్గొన్న సీపీఎం, సీపీఐ నాయకులు



ఆత్మకూరు(ఎం): తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేస్తున్న నాయకులు



మోటకొండూర్: బీసీ బంద్‌లో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు



ఆలేరురూరల్ : కొలనుపాకలో ..



బీబీనగర్ : రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు



భువనగిరిటౌన్ : రాస్తారోకో చేస్తున్న నాయకులు



రామన్నపేట : బంద్‌లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు



బొమ్మలరామారం : మానవహారంలో పాల్గొన్న నాయకులు



వలిగొండ : రాస్తారోకో చేస్తున్న నాయకులు



రాజాపేట : నిరసన తెలుపుతున్న నాయకులు



సంస్థాన్ నారాయణపురంలో..



గుండాలలో ..



అడ్డగూడూరు : రాస్తారోకో చేస్తున్న నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

బీసీ రిజర్వేషన్లపై కేంద్రం మొండి వైఖరి వీడాలి



యాదగిరిగుట్ట రూరల్ : ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : బీసీ రిజర్వేషన్లపై కేంద్రం మొండి వైఖరి వీడాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం శనివారం పట్టణ కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చట్ట సభల్లో ఆర్డినెన్స్ తీసుకొచ్చామన్నారు. బీజేపీ నాయకులు కేంద్రాన్ని ఒప్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరిగౌడ్, పట్టణ అధ్యక్షులు భిక్షపతి గౌడ్, మాజీ కౌన్సిలర్లు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మంగ సత్యనారాయణ, కానుగు బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వొద్దు



బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

ఆలేరు : స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వొద్దని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కోర్టుల్లో కేసుల ద్వారా బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా కాంగ్రెస్ కుటిల ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఆయన వెంట పుట్టమల్లేష్‌గౌడ్, బేతి రాములు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లను అడ్డుకునేది బీఆర్ఎస్, బీజేపీనే



మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరు: బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీల న్యాయమైన డిమాండ్ నెరవేరకుండా బీఆర్ఎస్,బీజేపీలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. బీసీల రాజకీయ అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేశారన్నారు. ఆయన వెంట ఆలేరు పట్టణ,మండల శాఖ అధ్యక్షులు ఇజాజ్, కొండ్రాజు వెంకటేశ్వర్లు, జెట్ట సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు న్యాయ సహాయం అందిస్తాం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి మహతీవైష్ణవి

చౌటుప్పల్ : వయోవృద్ధులకు న్యాయ సహాయం అందించి అండగా ఉంటామని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతీవైష్ణవి అన్నారు. చౌటుప్పల్‌లోని తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ సంరక్షణ ట్రిబ్యూనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లీగల్ సర్వీసెస్ క్లీనిక్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. వయోవృద్ధుల నుంచి ట్రిబ్యూనల్‌కు వచ్చే ఫిర్యాదులు, పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. గ్రామాల్లో పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వయోవృద్ధుల ఫిర్యాదులు, తీర్పుల కోసం ప్రతి శనివారం సమావేశం ఏర్పాటు చేసుకొని సమీక్షించాలని సూచించారు. ట్రిబ్యూనల్‌లోని సమావేశ అంశాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తల్లిదండ్రుల ఆస్తులను తీసుకొని వారి బాగోగులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేసే సంతానంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కేసుల తీర్పు విషయంలో పోలీసుల సహకారం పూర్తిగా కొరవడిందని ట్రిబ్యూనల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ముత్యాల సత్తిరెడ్డి జడ్జి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డీఏవో శ్రీనవాస్‌కుమార్, తహసీల్దార్ వీరాభాయి, ట్రిబ్యూనల్ సభ్యులు ముత్యాల సత్తిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సురేంద్రశర్మ, ప్యానల్ న్యాయవాది ఊడుగు శ్రీనివాస్, పారా వలంటీర్ ఎండి.గౌస్, ఆర్ఐలు సుధాకర్‌రావు, బాణాల రాంరెడ్డి, ట్రిబ్యూనల్ సెక్షన్ అధికారిణి కవిత పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముగిసిన ‘ఎఫ్‌డీపీ’



ఎఫ్‌డీపీ బ్రోచర్ విడుదల చేస్తున్న యూనివర్సిటీ డైరెక్టర్ దాసేశ్వరరావు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏఐసీటీఈ, అటల్ అకాడమి సహకారంతో కెమిస్ట్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఆరురోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి అటల్ ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎఫ్‌డీపీ) శనివారం ముగిసింది. ఏఐ డ్రివెన్ బయో రీమెడియేషన్ ఆఫ్ వేస్ట్ వాటర్ విత్ సస్టెనబుల్ హైడ్రోజన్ ప్రొడక్షన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. పద్మశ్రీ, ప్రొఫెసర్ ఈడీ జెమ్మిస్, ప్రొఫెసర్ భారతం ప్రసాద్ , ప్రొఫెసర్ కేఎస్ఎంఎస్ రాఘవరావు , ప్రొఫెసర్ కమలం జోసెఫ్‌లు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. హైడ్రోజన్ ఫ్యూయల్ ప్రొడక్షన్, స్టోరేజ్‌పై డాక్టర్ సయ్యద్ ఖాదిర్ మోయినుద్దీన్ (సౌది అరేబియా) ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ దాసేశ్వర్‌రావు, అధ్యాపకులు, రిసెర్చ్ స్కాలర్స్, డైరెక్టర్లు, డీన్లు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.